# పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత


సదస్సులో మాట్లాడుతున్న ఆదాయ పన్ను శాఖ అధికారి చక్రధారి

**పెద్దపెండ్యాల(ధర్మసాగర్), న్యూస్‌టుడే:** ప్రతి పౌరుడు సకాలంలో పన్నులు చెల్లించి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆదాయపు పన్ను అధికారి జి. చక్రధారి అన్నారు. ఆదాయ పన్ను దినోత్సవం సందర్భంగా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలలోని దిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్‌లో 11, 12వ తరగతి విద్యార్థులకు గురువారం అవగాహ సదస్సు నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ వి. రవికిరణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. చక్రధారి మాట్లాడుతూ.. పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనాడు
హనుమకొండ
శుక్రవారం జులై 25, 2025